క్లుప్తంగా

నేడు కాజులూరులో ఎంపీ బోస్ పర్యటన

కాజులూరు: గ్రామంలో బుధవారం రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) పిల్లి సుభాష్‌చంద్రబోస్ పర్యటించనున్నట్టు సర్పంచ్ దండంగి సరోజని తెలిపారు. మంగళవారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ఎంపీ బోస్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం–1, 3లకు ప్రారంభోత్సవం చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. స్థానిక ప్రజలు, మండల గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలన్నారు.

పాల సేకరణ కేంద్రాల్లో కంప్యూటరైజ్డ్ పరికరాలు

కపిలేశ్వరపురం: మండల పరిధి అంగరలో జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా నూతనంగా నెలకొల్పిన పాలసేకరణ కేంద్రంలో రూ.3 లక్షలు విలువైన కంప్యూటరైజ్డ్ పరికరాలను మంజూరు చేశారు. ప్రభుత్వం సమకూర్చిన పరికరాన్ని మంగళవారం పాలసేకరణ కేంద్రంలో అమర్చారు. మండల పశువైద్యాధికారి ఇందు, అంగర పశువైద్యశాల అధికారి రమణమూర్తి మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామాల్లో జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో కేంద్రానికి రూ.3 లక్షలు చొప్పున 13 కేంద్రాలకు రూ.39 లక్షలు విలువైన కంప్యూటరైజ్డ్ పరికరాలు మంజూరయ్యాయన్నారు. దాదాపు అన్ని కేంద్రాల్లో కంప్యూటర్, మిల్క్ ఎనలైజ్డ్ మిషన్, వెన్న శాతం కొలిచే పరికరాలను అమర్చామని, మూడు రోజుల్లో పాలసేకరణ ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు.

విద్యుత్ మీటర్లను త్వరితగతిన అమర్చాలి



అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

కపిలేశ్వరపురం (మండపేట): టిడ్కో ఇళ్లకు మంజూరైన విద్యుత్ మీటర్లను త్వరితగతిన అమర్చి విద్యుత్ సదుపాయాన్ని మెరుగుపర్చాలని మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. టిడ్కో ఇళ్లకు అమర్చేందుకు 200 విద్యుత్ మీటర్లు మంజూరయ్యాయి. వాటిని చైర్‌పర్సన్ మంగళవారం పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి విద్యుత్ సరఫరాకు సంబంధించి పలు ఆదేశాలనిచ్చారు. విద్యుత్ సరఫరాకు కృషి చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, వల్లు ప్రశాంత్ పాల్గొన్నారు

రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

కపిలేశ్వరపురం: పేద, మధ్య తరగతి ప్రజలకు నివాసయోగ్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, మండపేట ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, కేశవరం సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి అన్నారు. కేశవరం జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు మంగళవారం రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

కపిలేశ్వరపురం: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తహసీల్దార్ రాజరాజేశ్వరి అన్నారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని గ్రామ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ పి.వెంకటేశ్వరరావు, వీఆర్వోలు ఉన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

కె.గంగవరం: ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేయాలని సమగ్ర శిక్ష ఐఈ కోఆర్డినేటర్ ఎం.సత్యనారాయణ సూచించారు. మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు ఎ.నాగరాజు, సీహెచ్ ఆంజనేయులతో కలసి ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. నాడు–నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. హసన్‌బాద జెడ్పీ హైస్కూల్ నుంచి వచ్చిన రిసోర్సు పర్సన్ గోవిందరాజు సోషల్ ఆడిట్, యాప్‌లను గురించి అవగాహన కల్పించారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కపిలేశ్వరపురం (మండపేట): అర్తమూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. శ్రీవారి భక్తమండలి చైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో 450 మంది గోవిందమాలధారులు స్వామికి పూజలు చేశారు. గరుడ హోమం, శాంతి హోమం చేశారు. సంతాన ప్రాప్తి కోసం 50 మంది మహిళలు గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. భగవద్గీత ముక్తికి మార్గమనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగన్ పదిలం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- నియోజకవర్గంలో ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- 13 ఏళ్ల పార్టీ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్న ప్రజలు



మండపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ తోట, చైర్‌పర్సన్ దుర్గారాణి, పాపారాయుడు, పట్టాభి తదితరులు

కపిలేశ్వరపురం: వైఎస్సార్ ఆశయ సాధన, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 13 ఏళ్ల క్రితం ప్రారంభమై ప్రజల గుండెల్లో పదిలమైన వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. నియోజకవర్గంలోని మండపేట అర్బన్, రూరల్ గ్రామాలు, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో నాయకులు చేతులు మీదుగా ఆవిర్భావ ఉత్సవాలు, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేట పట్టణంలోని రాజారత్న సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, రైసుమిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చల్లా ప్రభాకరరావు, మూడు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. స్వీట్లు పంచారు. వృద్ధులకు పండ్లు పంచారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండపేట పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట రూరల్ గ్రామాల్లో...

మండపేట రూరల్ మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేశవరంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పలు గ్రామాల్లో పార్టీ రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ కురుపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, జి.వెంకటరమణ, నాయకులు కురుపూడి రాంబాబు, పలివెల సుధాకర్, పెదపాటి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో....

కపిలేశ్వరపురం మండలంలోలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనం నిర్వహించారు. కేదారిలంకలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కేక్ కట్ చేసి ఆవిర్భావ కార్యక్రమాలను ప్రారంభించారు. నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు వీధి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ చల్లా ప్రభాకరరావు పార్టీ నేపథ్యంపై మాట్లాడారు.

వైస్ ఎంపీపీలు సాకా శ్రీనివాస్ అద్దంకివారిలంకలోనూ, గుణ్ణం భాను ప్రసాద్, నాయకులు నక్కా సింహాచలం వెదురుమూడిలోనూ పార్టీ జెండాలను ఎగురవేశారు. పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు ఆవిర్భావ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సంక్షేమ పథం.. జగన్ నినాదం..

రాయవరం: పేదలకు అండగా..ప్రజా సంక్షేమమే లక్ష్యంగా..రాష్ట్రాభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని, సంక్షేమ పథం జగన్నినాదంగా మారిందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీ పీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. రాయవరంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థ సుపరిపాలన అందించాలనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీటీసీ గంటి రోజా, దేవస్థానం చైర్మన్ పులగం శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు మంతెన అచ్యుతారామరాజు, పడాల కమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పసలపూడిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కడలి పద్మావతి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్‌రెడ్డి, పార్టీ విప్ కర్రి విజేత, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, పార్టీ నేతలు పోతంశెట్టి సత్యస్వరూపరెడ్డి, పోతంశెట్టి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వి.సావరంలో ఉపసర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ, పార్టీ నేతలు కాకి కోటేశ్వరరావు, గొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు. సోమేశ్వరంలో సర్పంచ్ ఆరిఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ కాళ్ల అప్పారావు, సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గరగ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మాచవరంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, పార్టీ నేతలు మేడపాటి బసివిరెడ్డి, తాడి నారాయణరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, తమలంపూడి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



రాయవరంలో కేక్ కట్ చేస్తున్న సుబ్బరామారెడ్డి, ఎంపీపీ వెంకటరమణ తదితరులు

వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యం

- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



ఏరియా ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరాజు చైర్ పర్సన్ శ్రీదేవి

రామచంద్రపురం: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజల హృదయాలలో నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని, ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పేదరిక నిర్మూలనకు పార్టీ పనిచేస్తుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ వేడుకలను రామచంద్రపురం పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ బోస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రజాప్రస్థానం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల మేరకు అయిదేళ్ల పాటు పాలన చేసి పేదల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అమలు చేశారన్నారు. ఎక్కడా ఎటువంటి దళారులు లేకుండా పారదర్శకంగా అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీదేనని బోస్ అన్నారు. పార్టీ ఆవిర్భవించిన 14 ఏళ్లలో పేదల పక్షాన వైఎస్సార్ సీపీ నిలిచిందని, రాబోయే కాలంలో వైఎస్సార్ సీపీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పార్టీ పరిశీలకుడు శ్రీనివాసరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, పంచారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్‌లు కేతా శ్రీను, కట్టా శ్రీరాములు, నల్లా అంజమ్మ, బాసిన నాగమణి, ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ మల్లిడి సాయిలక్ష్మి, పార్టీ నేతలు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజులూరులో..

కాజులూరు: దేశ చరిత్రలో వైఎస్సార్ సీపీ పాలన ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందని ఎంపీపీ మాత భారతి అన్నారు. మండల గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గొల్లపాలెంలో పార్టీ సీనియర్ నాయకుడు, స్థానిక మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ ఆధ్వర్యంలోనూ, ఆర్యావటంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలోనూ, తణుకువాడలో పీఏసీఎస్ చైర్మన్ పితాని సుబ్రహ్మణ్యం, మంజేరులో గ్రామ సర్పంచ్ గుంటూరి అప్పారావు ఆధ్వర్యంలోనూ నాయకులు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక కట్ చేసి స్వీట్లు పంచారు. గొల్లపాలెంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ నేత పోతు శ్రీనివాసు తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ రాష్ట్రంలో ఏ పరిస్థితుల్లో పార్టీ ప్రారంభించాల్సి వచ్చిందో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల గృహసారథుల కమిటీ చైర్మన్ చింతపల్లి నాగేంద్రప్రసాద్, మండల పార్టీ యువజన విభాగం కన్వీనర్ పెంకే వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి నిమ్మితి విజయ్, ఉంగరాల శివ, పోలినాటి సూర్యచంద్రం, టేకుమూడి దుర్గారావు, పాలిక వీరబాబు, దేగల అబ్బు, చొల్లంగి వెంకన్న, కురుపూడి సూర్యనారాయణ, చంద్రరావు, కాకి శ్రీనివాసరావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



గొల్లపాలెంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించిన పార్టీ నాయకులు

లంక గ్రామాల అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: లంక గ్రామాల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. కేదారిలంక గ్రామంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్సీ తోట గ్రామంలో పర్యటించారు. ఎంపీడీఓ కొండలరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల నిర్వహణ తీరును పరిశీలించారు. వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ పరిశీలకులు చల్లా ప్రభాకరరావు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, సర్పంచ్‌ల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు వీధి వెంకటరెడ్డి, ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి గణేష్, కార్యదర్శి సీహెచ్.నరసింహారావులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరించారు. గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్సీ తోటకు హారతిపట్టారు. యువకులు బైక్ ర్యాలీగా తోటకు స్వాగతం పలికారు. గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వరదల సమయంలో లంక గ్రామాల ప్రజలకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అండగా నిలిచిన తీరును గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ గోదావరి నీటితో ధైర్యసాహసాలతో సావాసం చేసే లంక గ్రామాల ప్రజలకు ప్రతినిత్యం అండగా నిలుస్తానన్నారు. ఉద్యాన పంటల రక్షణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు యర్రంశెట్టి నాగేంద్ర, కాశిన శ్రీను, వీధి గంగాధర్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి, కొత్తపేట మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, నాయకులు మద్దింశెట్టి దొరబాబు, వీధి శ్రీను, కోణాల బుజ్జి, నేతల శ్రీను, మెట్ట ధర్మయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



కేదారిలంక గ్రామస్తుల సమస్యలను వింటున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



అముజూరులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ నాగమణి, లబ్ధిదారులు

కె.గంగవరం: మండలంలోని అముజూరు గ్రామ సచివాలయం వద్ద ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావులతో కలసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎంపీపీ నాగమణి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కలలను నిజం చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నానాపరపు కల్యాణి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీను, నాయకులు జత్తుగ శ్యామ్‌ప్రసాద్, మేడిశెట్టి శ్రీనివాసు, పెంకే రవిచంద్ర, గెద్దాడ సతీష్, నానాపరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న రబ్బానీ

కపిలేశ్వరపురం (మండపేట): మోకాలి శస్త్రచికిత్స కోసం మండపేట పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన షేక్ ఖాదర్ వల్లికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం మండపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రబ్బానీ చేతుల మీదుగా అందజేశారు. శస్త్ర చికిత్స కోసం ఖాదర్‌వల్లి తీవ్ర ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్నట్టు తెలుసుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రూ.70 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఆయనకు ఖాదర్‌వల్లి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ కార్యదర్శులు షేక్ ఇమామ్ సాహెబ్, సహస్తే హుస్సేన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ మోహిద్దీన్, షేక్ ఆర్షద్, షేక్ వల్లి, షేక్ అన్సర్ అలీ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

రాయవరం: పసలపూడిలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు భూమిపూజ చేశారు. బోగాల వీధిలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నేతలు నల్లమిల్లి వెంకటరెడ్డి, పోతంశెట్టి సత్యస్వరూపరెడ్డి, కర్రి సముద్రారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ

కురకాళ్లపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. సర్పంచ్ పిల్లి శారద, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలోని 55 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, ఉప సర్పంచ్ పితాని ప్రసాద్, పీఎంసీ చైర్మన్ కురుపూడి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నేతలు పిల్లి ప్రసాద్, వాసంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కూర్మాపురంలో వైఎస్సార్ చేయూత పథకంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం గ్రామంలో 77 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. సర్పంచ్ చౌటుపల్లి చక్రవేణి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటలక్ష్మి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు చౌటుపల్లి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి సూర్యనారాయణ, పరంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పసలపూడిలో సీసీ రోడ్డు భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ప్రజారోగ్య పరిరక్షణకు జగనన్న కృషి



కాజులూరు జగనన్న ఆరోగ్య సురక్షలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

కాజులూరు: రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి జగనన్న ఎంతగానో కృషి చేస్తున్నారని ఎంపీపీ మాత భారతి అన్నారు. మంగళవారం కాజులూరు గ్రామ సచివాలయం–1 ఆవరణలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దుగ్గుదుర్రు పీహెచ్‌సీ వైద్యాధికారి వై.సుప్రియ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఎస్‌జే కార్తిక్, పి.మౌనిక, జి.స్వాతి, సత్తిబాబు తదితర నిపుణులైన వైద్యులు పాల్గొని 410 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సుప్రియ మాట్లాడుతూ గ్రామాలలో పౌరులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు చికిత్స అందించడంతో పాటు ప్రజలకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దండంగి సరోజని, సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నాయిపేటలో సురక్ష శిబిరం

రామచంద్రపురం రూరల్: మండలంలోని అన్నాయిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు జి.సుశీల, బి.సౌమ్య, ప్రతాప్‌నాయుడు రోగులకు సేవలందించారు. ప్రభుత్వం అందజేసిన మందుల కిట్‌లను సర్పంచ్ దొరబాబు, ఉప సర్పంచ్ చల్లా బుజ్జి, వార్డు సభ్యులు తోట శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, వేమిరెడ్డి వెంకటలక్ష్మి, మంగళ శ్రీను, షేక్ మీరాబీల చేతుల మీదుగా అందజేశారు.

మహిళల జీవనోపాధికి చేయూత

రాయవరం: మహిళల జీవనోపాధికి ప్రభుత్వం చేయూతనందిస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని సోమేశ్వరం, లొల్ల గ్రామాల్లో మంగళవారం చేయూత, ఆసరా పథకాల్లో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. సోమేశ్వరం సర్పంచ్ ఆరిఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు, వెంకటరమణ మాట్లాడారు. సోమేశ్వరంలో 198 మహిళా శక్తి సంఘాలకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రూ.2,06,77,503 చెక్కును సర్పంచ్ ఆరిఫ్, ఎంపీటీసీ కాళ్ల అప్పారావు, దేవస్థానం చైర్మన్ గరగ వెంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా అందజేశారు. గ్రామంలో 268 మంది లబ్ధిదారులైన మహిళలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. లొల్లలో 23 మహిళా శక్తి సంఘాలకు వైఎస్సార్ ఆసరా కింద రూ.22,37,649 అందజేశారు. 13 మంది మహిళలకు ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మహమ్మద్ నాజర్, ఆర్ఐ పంపన రామారావు, పార్టీ నేతలు, పాల్గొన్నారు.



సోమేశ్వరంలో ఆసరా చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించాలి

కాజులూరు: ఆహారపు అలవాట్లపై విద్యార్థులు తగిన శ్రద్ధ వహించాలని గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.సౌజన్య అన్నారు. మంగళవారం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో పీహెచ్‌సీ సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.సౌజన్య విద్యార్థులకు అయోడిన్ లోపం వలన తలెత్తే వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యమైన ఉప్పు ఎంతమేర ఏ విధంగా ఉపయోగించాలో విద్యార్థులకు తెలిపారు. అయోడిన్ లోపాలు గుర్తించిన విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు.

త్యాగాలకు ప్రతీకగా మహనీయుల విగ్రహాలు

కపిలేశ్వరపురం (మండపేట): మానవ సమాజ ప్రగతికి మహనీయులు చేసిన త్యాగాలకు ప్రతీకగా వారి విగ్రహాలు నిలుస్తాయని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట పట్టణం వంతెన వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పే మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాల ఏర్పాటు పనులకు మంగళవారం ఎమ్మెల్సీ తోట, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాళ్లకూరి నాగబాబు శంకు స్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ఆధునిక తరానికి స్వాతంత్ర్యోద్యమ నాయకుల త్యాగాల చరిత్రకు సాక్ష్యాలుగా మహనీయుల విగ్రహాలు నిలుస్తాయన్నారు. విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ కౌన్సిల్‌కు ఆర్య వైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, రైసుమిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, నాయకులు జిన్నూరి సాయిబాబు, వాకాడ రాజశేఖరరెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహాల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తదితరులు

కూరగాయల విక్రయాల్లో అక్రమాలపై చర్యలు

కపిలేశ్వరపురం (మండపేట): కూరగాయల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ శాఖ జాయింట్ కంట్రోలర్ పి.సుధాకర్ హెచ్చరించారు. మండపేట పట్టణంలోని రైతు బజార్‌లో విక్రయాల తీరుపై మంగళవారం లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. కూరగాయల తూకం, నాణ్యత, ధరలు తదితర అంశాలపై దుకాణాల్లో తనిఖీ చేశారు. వినియోగదారులతో మాట్లాడి రైతు బజార్ నిర్వహణపై ఆరా తీశారు. నాణ్యతను తెలుసుకోవడం, తూకపు నిబంధనలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాజేష్, రామచంద్రపురం డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కుటుంబరావు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ బి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



మండపేట రైతు బజార్‌లో వినియోగదారులతో మాట్లాడుతున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలి

కపిలేశ్వరపురం (మండపేట): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇళ్ల పట్టాను పొందిన తమ సామాజిక వర్గానికి చెందిన గొల్తి గీతాంజలి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి విరమల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండపేట పట్టణంలో మంగళవారం స్థానిక సంఘ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందానంటూ సంతోషాన్ని వ్యక్తం చేయడాన్ని తట్టుకోలేక ఆమె చావుకు కారకులవ్వడాన్ని క్షమించరానిదన్నారు. పేద కుటుంబానికి నాలుగు పథకాలు ద్వారా లబ్ధి పొందితే తప్పేముందని, ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ హింసించాల్సిన అవసరమేమొచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెను వేధించిన వారిని చట్ట పరిధిలో శిక్షించాలన్నారు. ఆమె కుటుంబానికి మానవత్వంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. డిమాండ్ చేసిన వారిలో విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోటిపల్లి కృష్ణ, మండపేట కార్పెంటర్ సంఘం అధ్యక్షులు గోడి సుబ్రహ్మణ్య, కార్యదర్శి రామోజీకృష్ణ, జిల్లా స్వర్ణకార సంఘం ప్రచార కార్యదర్శి పాల్ రాజు, నాయకులు చెల్లూరి కుమారస్వామి, మండపేట మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్ ఉన్నారు.